## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్తక వాణిజ్య కమిటీ వైస్ చైర్మన్‌గా వందనపు శ్రీధర్

- వందనపు శ్రీధర్ 60వ జన్మదిన వేడుకలు
- రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ.10,116 భక్తిపూర్వక విరాళం
- అభినందనలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్

4


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఖమ్మం - వరంగల్ - నల్గొండ

ఆదివారం, 09 ఆగష్టు 2026







# పాత బావులతో ప్రాణ భయం

- రహదారి పక్కనే పెద్ద పాత బావులు
- ఎన్ఎస్పి కాలువ ప్రభుత్వ భూమి కబ్జాకు గురి ఐన పట్టించు కొని అధికారులు
- మామిడి మొక్కలు నాటి యాదేచ్చగా కలుపుకున్న భూస్వాములు
- మొద్దు నిద్రపోతున్న తల్లాడ ఎన్ఎస్పి అధికారులు

## ప్రజల ప్రాణాలు పోయేదాకా అధికారులు పట్టించుకోరా

**తల్లాడ, ఆగస్టు 8(నినాదం )**

తల్లాడ రెవిన్యూ పరిధిలో ఉన్న గాంధీనగర్ తండా నుండి గొల్లగూడెం వెళ్లే రోడ్ లో సాగు భూములకు వెళ్లే ఎన్ఎస్పీ కాలువ కు అనుకోని ఉన్న ఆర్ అండ్ బి రోడ్ అయినటువంటి రోడ్ లో క్రిష్టపురం, గొల్లగూడెం, మంగా పురం, పినపాక, కు ఆ దారి లో కార్లు ఆటోలు వాహన దారులు వెళ్తు ఉంటారు.ఐతే రోడ్డు పక్కనే పెద్ద లోతులో రెండు బావి లు ఉన్నాయి కనీసం వాటి అవసరం రైతుల కు ఎవరికి లేదు వాటిని ఎన్ఎస్పీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు మట్టి తో బుడపకుండా పట్టించు కోకుండా అలాగే వదిలి పెట్టారు. దీని వాళ్ళ బావి సమీ పంలో ఏమి జాగ్రత్త కి పెట్టక పోవడం తో ప్రయాణి కులు దెగ్గరకు వచ్చిన దాకా కనపడదు. పొరపాటున రాత్రి సమ యంలో కనుక ఆ బావిలో పొరపాటున ఏవి ఐన వాహనాలు పడితే ప్రజల ప్రాణాలే పోతాయి అన్నట్టుగా ఉన్నాయి. ఐతే స్థాని క ప్రజలు పలు మార్లు అధికారులకి ఎన్నో సార్లు విజ్ఞప్తులు ఇచ్చిన కుడా అధికారులు ఆ బావులు బుడపాకుండ పట్టిం చుకోవడం లేదని స్థానిక ప్రజలు, రైతులు అంటున్నారు.



**ప్రభుత్వ భూమిలో మామిడి మొక్కలు నాటిన భూ స్వాములు**

ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఎన్ఎస్పి కాలువ సరిగా పర్యావేక్షణ లేక పోవడం చేత రోడ్డు పక్కన మామిడి తోటలు ఉన్నాయి. ఐతే వారి హద్దులు ఉన్న వరకు పిన్సింగ్ రాళ్లు పాతి ఉన్నాయి. ఐతే వాళ్ళ తోటలకు బయట భాగం లో ఎన్ఎస్పి కాలువ ఉంది. ఐతే ఆ కాలువను ఎన్ఎస్పి అధికారులు పట్టించుకోకపోవడం తో వాళ్ళు భూ స్వాములు యాదేచ్చగా ఆ ప్రభుత్వ భూమిని కలుపుకొని ఆర్ అండ్ బి రోడ్డు వరకు పిన్సింగ్ వేసి మామిడి మొక్కలు వేశారు. అవి బాగా పెరిగే దశలో ఉన్నాయి. ఐతే ఇప్పటికి ఐన ఎన్ఎస్పి అధికారులు ఆ రోడ్డు లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న భూ స్వాములను గుర్తించి ఆ భూమిలో వేసిన మొక్కలను పూర్తిగా తొలిగించి ప్రభుత్వం వెంటనే అక్రమణకు గురి ఐన భూమిని రక్షించాలని తల్లాడ స్థానిక ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా ప్రమాదకరంగా ఉన్న రోడ్డు పక్కనే ఉన్న బావులను తక్షణమే వాటిని బూడిపించాలని ఆర్ అండ్ బి అధికారులు ఎన్ఎస్పి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



3

ఆర్అండ్‌బీ శాఖ పనితీరు

## ప్రశ్నార్థకం..

- ఆరు నెలలుగా పట్టించుకోని అధికారులు!
- ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఎప్పుడు?
- పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నెల్లిపాక ప్రజల డిమాండ్



5

అడవి బిడ్డల పండుగ రంగులు

## నిజమయ్యేనా..!?

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసి యువతకు భవిష్యత్ భరోసా కరువు
- ప్రశ్నార్థకంగా ఆదివాసి హక్కులు, చట్టాలు.. అందని పథకాలు
- నేటికీ ఏజెన్సీలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు కటకట
- చట్టాల అమలుకై ప్రతి ఆదివాసి ఉద్యోగి, నాయకుడు నడుం బిగించాలి

లెక్కల్లో తేడా..తిరిగి

## కట్టాలంటూ సర్‌చార్జ్!?

- నెల్లిపాక సొసైటీలో రూ.22 లక్షల నిధుల కలకలం
- అధ్యక్షుడు, కార్యదర్శి తిరిగి చెల్లించాలంటూ నోటీసు
- నాకు ఎలాంటి సంబంధం లేదు.. పూర్తి బాధ్యత సీఈఓదే
- సమగ్ర విచారణ జరిపి నిజాలు తేల్చాలి : సొసైటీ అధ్యక్షుడు




వార్త మెయిన్ లో..

# ఆగస్టు 10న జైల్ భరోను విజయవంతం చేయాలి

- రైతు, కార్మిక, వ్యవసాయ కూలీ, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా కదలాలి
- ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మాంచ్ జాతీయ కమిటీ సభ్యులు భూక్యా వీరభద్రం



**వైరా, ఆగస్టు 8( నినాదం):**
ఆగస్టు 10న దేశవ్యాప్తంగా అఖిల భారత కిసాన్ సభ, కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర జాతీయ ప్రజా సంఘాల పిలుపు మేరకు జరగనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మాంచ్ జాతీయ కమిటీ సభ్యులు భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. దేశంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, గిరిజనులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల ఐక్య నిరసనను తెలియజేయడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్య మని పేర్కొన్నారు. రాజ్యాంగ రక్షణలను బలహీనపరిచే, గిరిజన భూములు,అడవులు,సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను గిరిజనులు ఐక్యంగా వ్యతిరేకించాలన్నారు.అటవీ హక్కుల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని, పోడు రైతులకు హక్కులు కల్పించాలని, గ్రామసభల హక్కులను రక్షించాలని, ఐదో, ఆరో షెడ్యూల్ ప్రాంతాల రాజ్యాంగ రక్షణలను కాపాడాలని, ఖనిజ సంపదను కార్పొరేట్ దోపిడీకి అప్పగించకూడదనే డిమాండ్లతో గిరిజనులు కూడా ఆగస్టు 10న జైల్ భరోలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతులు తమ వ్యవసాయ పనిముట్లతో, ట్రాక్టర్లతో కదలాలని, వ్యవసాయ కూలీలు, కార్మికులు, గిరిజనులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, ప్రైవేట్ రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలంటే ప్రజల గొంతు బలంగా వినిపించాలని, ప్రజాస్వామ్యంలో ప్రజా ఉద్యమాలే ప్రభుత్వాలను ప్రశ్నించే ప్రధాన శక్తి అని, ఆగస్టు 10న ప్రతి గ్రామం నుంచి, ప్రతి మండలం నుంచి, ప్రతి కార్మిక కేంద్రం నుంచి ప్రజలుభారీ సంఖ్యలో జైల్ భరోకు తరలిరావాలన్నారు. రైతు, కార్మికుడు, వ్యవసాయ కూలీ, గిరిజనుడు, మహిళ, యువత ఐక్యంగా పోరాడితేనే ప్రజల హక్కులను రక్షించుకోగలమని పేర్కొన్నారు.రైతు హక్కుల కోసం, కార్మిక హక్కుల కోసం, వ్యవసాయ కూలీల ఉపాధి కోసం, గిరిజనుల భూమి, అడవి హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ఆర్అండ్‌బీ శాఖ పనితీరు ప్రశ్నార్థకం..

- ఆరు నెలలుగా పట్టించుకోని అధికారులు!
- ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఎప్పుడు?
- పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నెల్లిపాక ప్రజల డిమాండ్



**అశ్వాపురం,ఆగస్టు 8 (నినాదం):**
అశ్వాపురం మండలం నెల్లిపాక పంచాయతీ పరిధిలో ప్రజలు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన కీలక సమస్యపై ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పాఠశాలల ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ లిలిఆరు నెలల క్రితమే ఆర్అండ్‌బీ అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.నెల్లిపాక పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారులపై పలు ప్రమాదకర మలుపులు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో వాహనదారులను ముందస్తుగా అప్రమత్తం చేసే హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. మలుపుల వద్ద రహదారి పరిస్థితులను అంచనా వేయలేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.

**పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకం?**

నెల్లిపాక పంచాయతీ పరిధిలోని పాఠశాలల సమీపంలో విద్యార్థుల రాకపోకలు అధికంగా ఉంటాయని, అదే సమయంలో ప్రధాన రహదారులపై వాహనాలు వేగంగా ప్రయాణిస్తుం డటంతో ప్రమాదాల భయం నెలకొంటోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో వాహనాల వేగం నియంత్రణలో లేకపోవడం ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం అవసరమని స్థానికులు అంటున్నారు.

**ఆరు నెలలుగా పట్టించుకోని సమస్య**

ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆరు నెలల క్రితమే సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులకు లేఖ ద్వారా వివరించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలోనూ జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నిస్తున్నారు."ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలి" అని ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాన్ని అధికారులు అత్యవసరంగా పరిగణించాలని కోరుతున్నారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి**

ఆర్అండ్‌బీ అధికారులు ఇకనైనా స్పందించి నెల్లిపాక పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారులు, ప్రమాదకర మలుపులు, పాఠశాలల పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు రహదారి భద్రతకు అవసరమైన ఇతర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరు నెలల క్రితమే లేఖ ఇచ్చాం.. ఇంకా చర్యలు ఎప్పుడు?" అంటూ నెల్లిపాక పంచాయతీ ప్రజలు ఆర్అండ్‌బీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో

# ఘనంగా బోనాల జాతర

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**



**వైరా, ఆగస్టు 8 (నినాదం):**
వైరాలోని వాణి వివేకానంద విద్యాలయంలో ఆషాఢమాస బోనాల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయినీలు ప్రత్యేకంగా బోనాలను తయారు చేసి, అమ్మవారి విగ్రహాలను అలంకరించి విద్యార్థులతో కలిసి సాంప్రదాయ బద్ధంగా వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు, ప్రిన్సిపల్ వాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ నిలుస్తుందని తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు మన సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఆదివాసీ జెండా ఎగురవేయాలి

**ములకలపల్లి మండల ఆదివాసీ జేఏసీ నాయకులు కోండ్రు ప్రసాద్**



**ములకలపల్లి, ఆగస్టు 08(నినాదం):**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న నిర్వహించనున్న కార్యక్రమాన్ని ప్రతి ఆదివాసీ గుండెల్లో నింపుకుని, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ములకలపల్లి మండల ఆదివాసీ జేఏసీ నాయకులు కోండ్రు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుం టూ, తమ ప్రత్యేక జీవన విధానాన్ని కొనసాగిస్తూ హక్కులు, చట్టాల అమలు కోసం ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. జల్--జంగల్--జమీన్ కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గ్రామాల నుంచి ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, ఆదివాసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. "ఆదివాసీ ఐక్యతే మన బలం -- హక్కుల పరిరక్షణే మన లక్ష్యం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఐక్యంగా పాల్గొనాలని ఆదివాసీ సమాజానికి విజ్ఞప్తి చేశారు.



## చేనేత సంఘాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

- కమలాపూర్ లో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు
- సీనియర్ కార్మికులకు ఘన సన్మానం

**కమలాపూర్, ఆగస్టు 8 (నినాదం)**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని, సంఘాలు బలపడితేనే చేనేత కార్మిక కుటుంబాలు బాగుపడతాయని కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివ శంకర్ వ్యాఖ్యానించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కమలాపూర్, మర్రిపెల్లి గూడెం, గోపాల్ పూర్ గ్రామాల్లోని చేనేత సహకార సంఘాల్లో పనిచేస్తున్న సీనియర్ కార్మికులను శనివారం చేనేత కండువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా బొప్ప శివశంకర్ మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతి గాంచిన చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని, ఇంకా చేనేత వస్త్రాలను ఆదరించాల్సిన అవసరం మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శోభన్ బాబు, ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య చేరాల సారంగం, చేనేత సంఘాల అధ్యక్షులు బైరి జనార్ధన్, మామిడాల రమేష్, చేనేత కార్మికులు హాజరు.



## బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు,ఆగస్టు 8 (నినాదం)**
తొర్రూరు పాల కేంద్రంలో పాలు పోస్తున్న పాడి రైతులు యూనియన్ బ్యాంక్ అందించే లోన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పాల కేంద్రం డెయిరీ చైర్మన్ ఆర్. సమ్మయ్య కోరారు. మండలంలోని వెలికట్ట శివారు పాల కేంద్రంలో డెయిరీ మేనేజర్ సిహెచ్.రమేష్ ఆధ్వర్యంలో శనివారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎన్.నరేంద్ర వర్మ పాల కేంద్రాన్ని సందర్శించి పాల నాణ్యత,మరియు ఎన్ని గ్రామాల నుండి పాలు డెయిరీకి వస్తుందో పాడి రైతులు, వివిధ సెంటర్లో అధ్యక్షులతో మాట్లాడి పాల సరాఫరా గురించి తెలుసుకొని పాడి రైతులకు బ్యాంక్ లోన్ గురించి తెలిపారు. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్ సమయ మాట్లాడుతూ తొర్రూరు పాల కేంద్రం పరిధిలో ఉన్న పాడి రైతులు యూనియన్ బ్యాంక్ అందించే లోన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి రైతులకు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన బ్యాంక్ మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు ప్రభాకర్ రెడ్డి, బానోతు వెంకన్న, ఎం.సుధాకర్ రెడ్డి,డెయిరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులతో ముచ్చటించి.. తరగతి గదిలో పాఠాలు బోధించి..

- ములకలపల్లి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె
- నాణ్యతలో లోపాలు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరిక



**ములకలపల్లి ఆగస్టు 08 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కె జి బి వి), సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీని సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థినులతో ముచ్చటించి, కాసేపు తరగతి గదిలో పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మెస్‌ను పరిశీలించి, భోజన నాణ్యతపై ఆరా తీశారు. నిర్దేశిత మెనూ ప్రకారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని, నాణ్యతలో లోపాలు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. చివరగా





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా, వైద్య లక్ష్యాలను నీరుగార్చవద్దని అధికారులకు, యాజమాన్యానికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్తక వాణిజ్య కమిటీ

# వైస్ చైర్మన్‌గా వందనపు శ్రీధర్

- వందనపు శ్రీధర్ 60వ జన్మదిన వేడుకలు
- రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ.10,116 భక్తిపూర్వక విరాళం
- అభినందనలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్

**కొత్తగూడెం, ఆగస్టు 8(నినాదం )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సెక్రటరీ, విశ్వహిందూ పరిషత్ (ఎవూ) కొత్తగూడెం నగర అధ్యక్షులు, ప్రముఖ వర్తక రత్న వందనపు శ్రీధర్ 60వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు శు భాకాంక్షల వెల్లువ కురిసింది. సమాజ సేవ, ఆధ్యాత్మిక రంగాలలో నిరంతరం చురుగ్గా ఉండే శ్రీధర్ దంపతులు, ఆధ్యాత్మిక సేవలో సరికొత్త దృష్టాంతాన్ని నిలిపారు. కొత్తగూడెంలోని శ్రీ పాండురంగ భజన మందిర ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న "శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి" ఆలయ పునఃనిర్మాణం కోసం శ్రీధర్ – జ్యోతి దంపతులు, తమ కుమారుడు డాక్టర్ శ్రీ వాత్సవ్, కుమార్తె శ్రీలేఖల తరఫున రూ. 10,116 భారీ విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు. జన్మదినం నాడే స్వామివారి దివ్య సేవలో పాల్గొని తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు.



**రాష్ట్రస్థాయి కీలక బాధ్యతల్లో నియామకం**

వందనపు శ్రీధర్ సుదీర్ఘకాలంగా సమాజానికి, వర్తక రంగానికి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి, ఆయనను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్తక వాణిజ్య కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ మేరకు శుభదినాన ఆయన నూతన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ నియామకం పట్ల వ్యాపార, ఆధ్యాత్మిక, సామాజిక వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

**అభినందనల వెల్లువ -- దారా రమేష్ శుభాకాంక్షలు**

శ్రీధర్ జన్మదిన వేడుకలు మరియు రాష్ట్రస్థాయి పదవిలో నియమితులైన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ ఆయనకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. "వందనపు శ్రీధర్ ఆర్యవైశ్య సమాజానికి, వర్తక సోదరులకు నిరంతరం సేవలందిస్తున్న ఆదర్శమూర్తి. వాసవి మాత మరియు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణాకటాక్షాలతో, ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలి. ఆయన ఆశయాలన్నీ సిద్ధించాలని, భవిష్యత్తులో మరిన్ని కీలక పదవులను అధిరోహించి




సమాజానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని దారా రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ వ్యాపార, సామాజిక సంఘాల ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొని శ్రీధర్ దంపతులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు.



## మోదీ సర్కార్‌పై పోరుకు కలిసిరండి!..

- ఆగస్టు 10న 'జైలుభరో'ను జయప్రదం చేయండి..
- సీఐటీయూ మండల కన్వీనర్ రఘు పిలుపు...

**మండల, ఆగష్టు 8(నినాదం)**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనివల్ల వ్యాపారాలు లేక ఫుట్‌పాత్ చిరువ్యాపారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సీఐటీయూ మండల కన్వీనర్ మునహరి రఘు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఫుట్‌పాత్ చిరువ్యాపారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేయడం దురదృష్టకరమన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం, రైతాంగం, వ్యవసాయ కూలీలు, చిరువ్యా పారుల సమస్యల పరిష్కారం కోసం క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా చేపట్టే మండల కేంద్రాల ఆందోళనలు, 'జైలుభరో' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, మధు ప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు



## ముత్యాలంపాడులో ఆగస్టు 9న ఆదివాసి జెండా దిమ్మె ఆవిష్కరణ

**సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్మించిన జెండా దిమ్మె ప్రారంభోత్సవం**

**ములకలపల్లి, ఆగస్టు 08(నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రత్యేకంగా నిర్మించిన ఆదివాసీ జెండా దిమ్మె ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ముత్యాలంపాడు గ్రామ సర్పంచ్ కల్లూరి కిషోర్ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఆత్మగౌరవాన్ని చాటేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ఆదివాసీ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్, ఈసం శివ, ఈసం బాబురావు, మడకం రవి, కుంజా రాజేష్, ఈసం కిరణ్, ఈసం శ్రీను, పొడియం వెంకటకష్ణ ఈసం ఇసాక్, సోయం రాములు ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ స్పీకర్ మధుసూదనాచారిని కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

**తల్లాడ, ఆగస్టు 8(నినాదం )**

తెలంగాణ శాసనసభ మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ ల ప్రధాన ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారిని హైదరాబాద్ అసెంబ్లీ హాల్ లో ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష నరసింహ చారి మరియు ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గంటల వెంకట చారి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాజీ స్పీకర్‌తో వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు తుమాటి రామారావు సతీమణి శ్రీదేవి కూడా పాల్గొని, మాజీ స్పీకర్ మధుసూదనాచారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన పలువురు ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల పండుగ రంగులు నిజమయ్యేనా..!?



ఆదివాసి దినోత్సవారికి సార్థకత లభించేనా..?

## నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసి యువతకు భవిష్యత్ భరోసా కరువు
- ప్రశ్నార్థకంగా ఆదివాసి హక్కులు, చట్టాలు.. అందని పథకాలు
- నేటికీ ఏజెన్సీలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు కటకట
- చట్టాల అమలుకై ప్రతి ఆదివాసి ఉద్యోగి, నాయకుడు నడుం బిగించాలి

**ఆళ్లపల్లి, ఆగస్టు 8(నినాదం)**

జల, జంగల్, జమీన్ హక్కుల కోసం, ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతీకగా నిలిచే ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అయితే, పండగల రంగుల వెనుక గిరిజనుల నిత్య జీవితం మాత్రం అనేక సవాళ్లతో, నిరాశలతో కొట్టుమిట్టాడుతోంది. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, రక్షణలు ఏజెన్సీలో పక్కాగా అమలు కాకపో వడం, నిధుల మళ్లింపు, చట్టపరమైన సంక్షోభాలు ఆదివాసీ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.

**'ట్రైకార్' కనుమరుగు.. ఎస్టీడీఎఫ్ నిధుల దారి మళ్లింపు**

స్వయం ఉపాధిలో గిరిజన యువతను ఆర్థికంగా నిలబెట్టడంలో 'ట్రైకార్'లో పోసబ్సిడీ రుణాలు, వ్యాపార శిక్షణలు, పాడి పంటలు, వాహనాల పంపిణీ ద్వారా వేలాది మంది గిరిజన కుటుంబాలకు నిలకడైన ఆదాయ మార్గాన్ని చూపించి ఒకప్పుడు కీలకంగా ఉండేది కానీ, గత కొంతకాలంగా ట్రైకార్‌కు సరైన నిధుల కేటాయింపులు లేక, కార్యకలాపాలు దాదాపు స్తంభించిపోయాయి. బ్యాంకర్ల నుంచి సహకారం కరువవ్వడం, కార్పొరేషన్ ఇచ్చే ప్రోత్సాహం తగ్గడంతో నిరుద్యోగ గిరిజన యువత స్వయం ఉపాధి కలలు అడియాసలయ్యాయి. గిరిజనాభివృద్ధికి విప్లవాత్మక మార్పుగా భావించిన 'షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి నిధి' ఆశించిన లక్ష్యాన్ని నెరవేర్చడంలో విఫలమవుతోంది. ఏజెన్సీలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు వంటి ప్రత్యేక అవసరాలకు ఖర్చు చేయాల్సిన నిధులు ఇతర సాధారణ పథకాలకు మళ్లుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన రూ.కోట్ల నిధులు కాగితాలకే పరిమితమవుతుండటంతో గూడేలు, తండాలు నేటికీ కనీస వసతులకు దూరంగానే ఉండిపోతున్నాయి.

**జీవో నెం. 3 కొట్టివేత.. ముదిరిన నిరుద్యోగ సంక్షోభం**

ఏజెన్సీ ప్రాంతాల్లోని పాఠశాలల్లో 100% ఉపాధ్యాయ ఉద్యోగాలను స్థానిక ఆదివాసీలకే కేటాయించే 'జీవో నెం. 3'ని సుప్రీంకోర్టు కొట్టివేయడం ఆదివాసీ సమాజానికి గొడ్డలిపెట్టుగా మారింది. దశాబ్దాలుగా ఉన్న ఉపాధి రక్షణ కోల్పోవడంతో వేలాది మంది గిరిజన యువకులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. దీనికి ప్రత్యామ్నాయంగా రాజ్యాంగబద్ధమైన చట్టపరమైన రక్షణలు కల్పించడంలో ప్రభుత్వాలు మౌనం వహించడంతో ఏజెన్సీలో నిరుద్యోగ శాతమే కాక, యువతలో అశాంతి కూడా పెరుగుతోంది.




**ఆదివాసి దినోత్సవారికి సార్థకత లభించేనా..?**

ఆదివాసీ దినోత్సవం రోజున కేవలం శుభాకాంక్షలు తెలుపడానికే పరిమితం కాకుండా, వారి హక్కులను కాపాడే దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలి. ఏజెన్సీ యువత ఉపాధి హక్కులకు భంగం కలగకుండా చట్టసభల్లో ప్రత్యేక బిల్లులు లేదా రాజ్యాంగ సవరణల ద్వారా స్పష్టమైన రక్షణ కల్పించాలి. ట్రైకార్‌కు తగినంత బడ్జెట్ కేటాయించి, సబ్సిడీ రుణాల పంపిణీని తక్షణమే పునఃప్రారంభించాలి. గిరిజన నిధులు ఏజెన్సీ అభివృద్ధికి మాత్రమే ఖర్చయ్యేలా కఠినమైన చట్టపరమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రకృతిని ప్రేమిస్తూ, సంస్కృతిని కాపాడుకుంటున్న ఆదివాసీ సమాజానికి కేవలం హామీలు కాక, వారి భవిష్యత్తుకు బలమైన రాజ్యాంగ, ఆర్థిక భరోసా ఇవ్వడమే నిజమైన ఆదివాసీ దినోత్సవ సార్థకత.





## అకాల మృతికి చలించిన నాయకులు.. కుటుంబానికి ఆర్థిక చేయూత

**అశ్వాపురం, ఆగస్టు 8(నినాదం):**
అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన దేరంగుల నాగులు అకాల మరణం చెందడంతో బీఆర్ఎస్ నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య రూ.5,000, ఇంటెలిజెన్స్ మాజీ ఎస్సై కాసరబాద శ్రీనివాస్ రూ.3,000 ఆర్థిక సాయాన్ని నాగులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగులు అకాల మరణం కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, మర్రి మల్లారెడ్డి, దేరంగుల వెంకులు, దేరంగుల వెంకన్న, నగునూరు దుర్గాప్రసాద్, మర్రి అశోక్‌రెడ్డి, చేను శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## జైల్‌భరోను జయప్రదం చేయాలి

**పాలకవీడు, ఆగస్టు 8(నినాదం):**
: ఈనెల 10న హుజూర్‌నగర్‌లో నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారజాత శనివారం పాలకవీడు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా మార్చడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశ రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, వాటిని రద్దు చేయాలని కోరారు. జైల్‌భరోలో కార్మికులు, కర్షకులు, స్కీం వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పగడాల మటేష్, ఏసురత్నం, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, మల్లయ్య, వీరబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



### మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో

## బయట వ్యక్తి ఆఫీస్ తాళం తీసిన వైనం

**ములకలపల్లి, ఆగస్టు 08 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం శనివారం రోజు ఉదయం సెలవు దినం రోజున మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఇతర బయట వ్యక్తి ఆఫీస్ తాళం తీసినాడు మాదారం గ్రామ పంచాయతీ లో ఇది ఒక పెద్ద చర్చ జరుగుతుంది. గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఉన్న ప్రభుత్వ ఆస్తులకు బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామ పంచాయతీ ప్రజలు విమర్శిస్తున్నారు. సెలవు రోజు న ఇతర బయట వ్యక్తి కి ఆఫీస్ కి ఏమి సంబంధం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వీడాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

